విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా
మంగళవారం 8 అక్టోబరు, 2024. 4 పేజీలు

సమస్యలను పునరావృతం కానివ్వద్దు
అదనపు కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి పరిష్కారం చూపాలని అదనపు కమిషనర్ శర్మద అధికారులకు సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. రెవిన్యూ విభాగానికి సంబంధించి రెండు, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి పది, టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి ఆరు, పబ్లిక్ హెల్త్ కు రెండు, హౌసింగ్ విభాగానికి నాలుగు24 ఫిర్యాదులను అందు కున్నారు. అనంతరం అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఎస్ ఈ రామ్మోహన్, హెల్త్ ఆఫీసర్ చైతన్య, సిటీ ప్లానర్ కృష్ణ కిషోర్, మేనేజర్ హినయతుల్లా, టిపిఆర్ఓ బాలకృష్ణ పలువురు అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి నిర్ణయంతో
గీత కార్మికుల్లో వెలుగులు: గౌడ ఐక్య వేదిక

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : గీత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం కేటాయిస్తున్న మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించారని, ఆ షాపులను వారికే కేటాయించాలని బినామీలను ఎట్టి పరిస్థితిలో కూడా ప్రోత్సహించకూడదని గౌడ్ ఐక్యవేదిక సీనియర్ నేత బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని గౌడ్ ఐక్యవేదిక కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా మాట్లాడుతూ గౌడ కులస్తులు ఆర్థిక కష్టాలు తొలగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గౌడ కులస్తులకు మంచి అవకాశాన్ని కల్పించారన్నారు. గౌడ్ సంఘం రాష్ట్ర నేత అన్నం దయాకర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు కేటాయించిన మద్యం దుకాణాలకు ఇతర కులస్తులు జోక్యం చేసుకొని బినామీలుగా టెండర్లు వేయిస్తే సహించేది లేదన్నారు. నెల్లూరు బొల్లినేని హాస్పిటల్ వద్ద గౌడ ఐక్యవేదిక కార్యాలయాన్ని ఏర్పాటుచేశామనిసంబంధించి ఎటువంటి సమాచారంకైనా సంప్రదించాలన్నారు.గౌడ సంఘం నేత నడవడి ముత్యం గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత సొసైటీకార్మికులు అప్రమత్తంగా ఉండాలని కొంతమంది మభ్యపెట్టే వారిమాటలు నమ్మితే కేసులుమనకి కాసులు వారికి మిగులుతాయన్నారు. కల్లుగీతకార్మికులదుకాణాలకు కల్లుగీత కార్మికుల మాత్రమే టెండర్లువేసిదక్కించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నేత అన్నం దయాకర్ గౌడ్ కేవీఆర్ గ్రూప్ అధినేత కుదుముల నాగేశ్వరరావు గౌడ్, దద్దోలు చక్రపాణి, వెంపులూరు భాస్కర్ గౌడ్, చిలక శ్రీనివాసులు, మారుపోయిన జనార్ధన్ గౌడ్, జడపల్లి రామారావు, తుళ్లూరు మల్లికార్జున, పంతంగి సుబ్బారావు, మోర్ల శీనయ్య, దాసరి వెంకటేశ్వర్లు, హరి మారుబోయిన శ్రీహరి,బండ్ల శంకరయ్య, మడపర్తిరాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఇసుక కొరత లేదు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జిల్లాలో ఇసుక నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, జిల్లాలోని మూడు ఇసుక యార్డులలో 70వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. జిల్లాలో ఇసుక నిల్వలు, సరఫరాపై సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్, ఎస్పీ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక కొరత లేదని, ప్రజల అవసరాల కంటే రెట్టింపు ఇసుక అందుబాటులో వుందని చెప్పారు. జిల్లాలోని మూడు ఇసుక యార్డులలో 70వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. మన జిల్లాలో గత ఏడాది కంటే 50శాతం తక్కువ ధరకు ఒక టన్ను ఇసుకను 350కే అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ప్రతి రోజూ సుమారు 3500 టన్నుల ఇసుక అవసరమవుతుందని, మన దగ్గర సుమారు 4500 టన్నుల వరకు ఇసుక అందుబాటులో వుందని, దీనిని 7000 మెట్రిక్ టన్నుల వరకు పెంచనున్నట్లు కలెక్టర్ చెప్పారు. మన జిల్లాతో పాటుప్రకాశం, బాపట్ల జిల్లాలకు ఇసుకను అందించనున్నట్లు చెప్పారు. కందుకూరులో మరో యార్డును ప్రారంభి స్తున్నామని, ఈనెల 15వ తేదీ తరువాత మరో నాలుగు ఓపెన్ రీచ్‌లను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మినగల్లు, పడమటి కంభంపాడు, పల్లిపాడు, విరువూరులో ఈఓపెన్‌రీచ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో డీ సిల్టేషన్ పాయింట్ల ద్వారా 2,26,198 టన్నులు, సెమి మెకన్కెజ్డ్ రీచ్‌లద్వారా 13,03,500 టన్నులు, ఓపెన్ రీచ్‌లద్వారా2,86,500టన్నులుమొత్తం 18,16,198 టన్నుల ఇసుకను జిల్లాల ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ వివరించారు. ప్రజలు ఎవరూ కూడా ఇసుక కోసం దళారులను ఆశ్రయించవద్దని, ప్రజలందరూ ఏపి శాండ్ పోర్టల్ ద్వారా మాత్రమే ఇసుకను బుక్ చేసుకోవాలని సూచించారు. ఏపి శాండ్ పోర్టల్‌లో ఇసుక బుక్ చేసుకున్న వారుసొంత వాహనం ద్వారా ఇసుక తీసుకెళ్ల వచ్చని లేదంటే పోర్టల్‌లోనే ట్రాన్స్‌పోర్టు సౌకర్యం కూడా ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ట్రాన్స్‌పోర్టు చార్జీలను సిస్టం ద్వారా నిర్ణయిస్తామని, ఆ మేరకు పోర్టల్‌తో అనుసంధానమైన 300పైగా ట్రాన్స్‌పోర్టర్లలో ఎవరైనా ముందుకొచ్చి ఇసుకను సిస్టం నిర్ణయించిన ధరకే రవాణా చేస్తారని చెప్పారు. ట్రాన్స్‌పోర్టు ధరల విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. ప్రజల అవసరాలకు పోను ప్రైవేటు,

2లో

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల
నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోమవారంప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందరంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న ద ృష్ట్యా అధికారులు ఆ దిశగా పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం చూపకుండానే ఆయా అర్జీలను మూసి వేయకూడదన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాని సందరాలలో ఆయా అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వివరించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీల పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించాలన్నారు.కాగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 264 అర్జీలు అందాయి. ఇందులో ఎక్కువగా రెవెన్యూకు సంబంధించి126అర్జీలు, మున్సిపల్శాఖకు సంబంధించి 39 ,పంచాయతీ రాజ్ కు 21, పోలీసు శాఖ కు సంబంధించి 19 అర్జీలు, సర్వే కు 15 అర్జీలు వున్నాయి.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లవన్న, జడ్పీ ఇంచార్జి సీఈవో మోహన్ రావు , జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి , డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు కుమారి, డ్వామా పిడి గంగా భవాని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, డిఇవో రామారావు, డిటిసి చందర్, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్,హౌసింగ్ పీడీ వేణు గోపాల్,సమగ్ర శిక్ష ఏపీవో ఉషా రాణి తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఢిల్లీలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికారు. ఢిల్లీలో సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ఇతర కేంద్ర మంత్రులను కలిసేందుకు సీఎం చంద్రబాబు ఢిల్లీ చేరుకున్నారు.ఈనేపథ్యంలో ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,ఇతర ఎంపీలు స్వాగతం పలికారు. ఈ సందరేగా ఎంపీ వేమిరెడ్డి ని సీఎం ఆప్యాయంగా పలకరించారు.

లోపలి పేజీలలో....

సేంద్రియ, మత్స్య ఉత్పత్తులను ప్రోత్సహించాలి: మేయర్ ....4లో

కాకాని వ్యక్తిగత విమర్శలు మానుకో .....4లో

ఎస్సీవర్గీకరణను అమలు చేయాలి :ఎమ్మార్పీఎస్ .....3లో

గిరిజనులకు దుప్పట్లు, భోజనం పంపిణి

విశాలాంధ్ర-కావలి : నేడు నల్లూరి. రామ్మూర్తి 11 వ వర్ధంతి సందర్బంగా వారి కుమారులు నల్లూరి. మధుబాబు, నల్లూరి. గోపీచంద్ ల దాత్రుత్వంతో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘని బాషా తెలిపారు. ఈ సందర్బంగా ఘనిబాషా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా వారి తండ్రి జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారి కుటుంబ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రతి ఒక్కరు ఇదే విధంగా పెదప్రజలకు సాయమందించాలన్నారు. ఈ కార్యక్రంలో లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి, హ్యాపీ సేవా సంస్థ సలహాదారులు చెవురు. ప్రభయ్య, షేక్. చాన్ బాషా, సయ్యద్. నౌషద్ అలీ, సోమిశెట్టి. మాల్యాద్రి తదితరులు సేవలందించారు.

పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు నగరం దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము నందు శరన్నవరాత్రి మహెూత్సవముల సందర్భముగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రీగజలక్ష్మి అలంకారము చేయుట జరిగినది. శ్రీ గజలక్ష్మి అలంకారమునకు ఉభయకర్తలుగా పొట్టిపాటి ద్వారకనాథ్ రెడ్డి , ఛైర్మన్ ఎం.డి నిప్పో- నెల్లూరు వారు వ్యవహరించారు. అనంతరం సంపుటీకరణ చండీ హెూమం ఉభయకర్తలుగాలక్ష్మీ వెంకట సంజీవరావు,హిమబిందు శ్రీ సుందరేశ్వరస్వామి ఆలయము నందు శ్రీ లలితా కుంకుమార్చన,మహాన్యాసమునకు ఉభయ కర్తలుగా కొమ్మన తిరుమలేశ్వర రెడ్డి,లక్ష్మిశిరీష వ్యవహారించారు. సాయంత్రం ప్రత్యేక పుష్పాలంకారమునకు ఉభయకర్తలుగా కొలపర్తి వెంకట రమేష్ కుమార్,సువర? లక్ష్మి వ్యవహరించారు.విశేష సంఖ్యలో భక్తులుప్రదక్షిణలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ముఖ్యఉత్సవ అధికారి జె.శ్రీనివాస రావు, ఆలయ ఛైర్మన్ రత్నం జయరాం ఉత్సవ కమిటీ ఛైర్మన్ అళహరి విజయ్ కుమార్, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

దేవిశ్రీ రాజరాజేశ్వరీ దేవి అవతారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవా లయంలో జరుగుతున్న దసరా శర న్నవరాత్రి ఉత్సవాలలో ఐదవ వ రోజు అమ్మవారు శ్రీ రాజ రాజేశ్వరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రదాన ఆర్చకులు కారం చెదు వేం కటేశ్వర స్వామి అర్చకు లు దుర్గా స్వామి,రామనాధశ్వర శర్మ వేద మంత్రుల నడుమ అం త్యంత వై భవంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారి కి ప్రత్యేక అలంకరణ రామనాధేశ్వ ర శర్మ నిర్వహించా రు.భక్తులు రాజరాజేశ్వరిదేవి అవ తారంలో శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరి దేవిని దర్శించు కోని తీర్ధ ప్రసా దాలు స్వీకరించి అమ్మవార్ల కృపకు పాత్రులైనారు.

పాఠశాల స్థాయిలో వృత్తి విద్య ఇంటెన్షిప్ ఉపాధికి తొలిమెట్టు

విశాలాంధ్ర -కడప : వృత్తి విద్యలో భాగంగా జిల్లా పరిషత్ చింతకొమ్మదిన్నె ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఇంటెన్షిప్ లో పాల్గొనడం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చునని జిల్లా జిసిడిఓ విజయ కుమారి గారు తెలిపారు. స్థానిక అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, చింతకొమ్మదిన్నె, కడప మరియు ప్రభుత్వ ఐటిఐ కళాశాల, కడప, 132/33 కెవి సబ్‌స్టేషన్ చింతకొమ్మదిన్నె మరియు 33/11 కెవి సబ్‌స్టేషన్ల లను సందర్శించి ఇంటర్ షిప్ చేస్తున్న విద్యార్థులు తో వృత్తి విద్య యొక్క ఉపయోగాలను వివరించారు., ఈ కార్యక్రమంలో ఒకేషనల్ కో-ఆర్డినేటర్లు వృత్తి విద్యా ఉపాధ్యారాలు వాణి, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సిబ్బంది, ఐటిఐ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణలపై సదస్సు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వక్ఫ్ చట్ట సవరణలు - దాని పరిణామాలు అనే అంశంపై అక్టోబర్ 8 మంగళవారం సాయంత్రం 5గంటలకు డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరుగనున్న సదస్సును జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ కోరారు. ఈ సందర్భంగా సోమవారం బాలాజీ నగర్ లోనిఆవాజ్ జిల్లాకార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పార్లమెంటు సమావేశాల్లో కేంద్రం పార్లమెంటులో వక్ఫ్ చట్టాన్ని సవరణలు చేయాలని బిల్లు ప్రవేశపెట్టగా ప్రతి పక్ష ఒత్తిడితో ఆ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఏర్పాటు చేసిఆకమిటీకిపంపించారన్నారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ కూడా ప్రజల నుంచి, సంస్థల నుంచి నామమాత్రంగా ప్రజా అభిప్రాయ సేకరణ చేశారన్నారు. వక్ఫ్ చట్ట సవరణలకు వ్యతిరేకంగా గతంలో ఆవాజ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలు, తహసీల్దార్ లకు వినతిపత్రాలు, కలెక్టరేట్ వద్ద ధర్నా వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. వక్ఫ్ చట్ట సవరణలలో ఉన్న లోటు పాట్లు అందరికీ తెలియాలనే ఉద్దేశంతో మంగళవారం సాయంత్రం సదస్సును నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు, ఆవాజ్ వ్యవస్థాపకులు ఎంఏ గఫూర్ హాజరవుతున్నారని జిల్లాలో ఉన్న మైనారిటీలు, ఇమామ్ లు, మౌజన్ లు,ముతవల్లి లు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా హాజరై సదస్సును జయప్రదం చేయాలన్నారు.

జిల్లాలో ఇసుక కొరత లేదు: కలెక్టర్

(మొదటి పేజి తరువాయి) భవన నిర్మాణాలకు బల్క్‌గా ఇసుక సరఫరాకు పోర్టల్‌లో 25శాతం కేటాయించామని, బల్క్ బుకింగ్స్‌ను జేసీ పరిశీలించి ఆమోదించనున్నట్లు చెప్పారు. ఇసుక పక్కదారి పట్టకుండా జిల్లా టాస్క్‌ఫోర్సు కమిటీని నియమించినట్లు కలెక్టర్ చెప్పారు. ఇసుక దుర్వినియోగం కాకుండాబుక్ చేసుకున్న ఇసుకను సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా అని క్షేత్రస్థాయిలో సచివాలయ వ్యవస్థ, జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించనున్నట్లు చెప్పారు. ఇసుక ఫిర్యాదులు, సమాచారం కోసం టోల్‌ఫ్రీ నెంబరు 0861 2943569 ఏర్పాటు, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఫెసిలిటేషన్ సెంటర్,హెల్ప్ డెస్క్, కోఆర్డినేషన్ టీంను 8మంది సచివాలయ ఉద్యోగులతో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ టీం వినియోగదారులు, ట్రాన్స్ పోర్టర్లతో సమన్వయం చేసుకుంటూ ఇసుక సకాలంలో సరఫరా అయ్యేందుకు పనిచేస్తుందని చెప్పారు. ఇసుక ఫిర్యాదులు, సమాచారం, సందేహాల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 0861-2943569ను ప్రజలు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇసుకను పారదర్శకంగా ప్రజలకు అందించేందుకు జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని, ఎవరైనా సరే ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన ఇసుక విధానంలో అక్రమాలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ఎస్పీ కృష్ణకాంత్ చెప్పారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులతో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని మూడు ఇసుక యార్డుల వద్ద సీసీ కెమెరాలతో నిఘా వుంచామని, గుర్తింపు పొందిన వాహనాలను మాత్రమే యార్డులలోనికి అనుమతిస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. ఇప్పటివరకు 350మందిపై కేసులు నమోదు చేశామని, 290కి పైగ వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్పీ వివరించారు.మీడియా వారుఇసుక అక్రమాలపై సమాచారాన్ని తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ కూడా ఇసుక కోసం దళారుల మాటల నమ్మకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకోవాలని సూచించారు.

ఐ ఆర్, పెండింగ్లో ఉన్న పిఆర్సి డి ఏ అరియర్స్‌కు

చెల్లింపులపై అనుకూలంగా హామీ ఇవ్వాలి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: ఈనెల 10 నజరిగే రాష్ట్ర మంత్రివర్గ క్యాబినెట్లో ఎంప్లాయిస్ పెన్షనర్లకు చెల్లించవలసిన 12వ పిఆర్సి సంబంధించి ఐ ఆర్ మరియు గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న పిఆర్‌సి, డిఎ అరియర్స్ చెల్లింపులు గురించి దసరా సందర్భంగా అనుకూలంగా హామీ ఇవ్వగలరని అందరూ ఎదురు చూస్తున్నారని రిటైర్మెంట్ ఎంప్లాయ్ పి కుమార్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. ఎన్నికల ముందు సదరు విషయాలపై సీఎం హామీ ఇచ్చినందున అందరూ ఆశలు పెట్టుకొని ఉన్నారని తెలిపారు ఎంప్లాయిస్ న్యాయమైన కోరికలు తీర్చి మాట నిలబెట్టుకుంటారని ఎదురు చూస్తున్నామని ఆయన మరియు పలువురు రిటైర్మెంట్ ఎంప్లాయిస్ కోరుతున్నారు.

వాకర్ వితరణ

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీలో నివాసముంటున్న వృద్దుడు పోతురాజు అనే పక్షవాత బాధితుడికి ఎ. భాను కుమార్ సహకారంతో వాకర్ వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పోతురాజు కొన్ని సంవత్సరాల క్రితం నుంచి అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితం కావడం జరిగిందని,ఇటీవల పక్షవాతం కూడా రావడంతో మరింతగా అనారోగ్యం బారిన పడటంతో నడవడానికే కష్టంగా మారిందని తెలిపారు. అతనిని పరిస్థితిని గుర్తించి నేడు సంయుక్త సేవా సంస్థ ద్వారా దాత భాను కుమార్ సహకారంతో వాకర్ వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దాత భాను కుమార్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

ఆదిలక్ష్మీ దేవి గజలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని పెంచలకోన క్షేత్రంలో ఆదిలక్ష్మి దేవి గజలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.దసరా శరన్నవరా త్రి మ హెూత్సవ సందర్భంగా ఐదవ రోజు ఉదయం మూలమూర్తి అమ్మవారికి వస్త్ర సమర్పణ మరియు పుష్పాలంకరణ ఉ 10 గం. లకు స్నపన తిరుమంజనం సాయంత్రం 6 గం.లకు మూలమూర్తి అమ్మవా రికి పూలంగి సేవ సామూహిక కుం కుమార్చన మరియు గజ లక్ష్మి అలంకారము ఆలయ ప్రధానార్చ కులు,వేదపండితుల మంత్రోచ్ఛరేణ లతో వైభవంగా నిర్వహించడమై నది భక్తులకు ఎటువంటి లోటుపా ట్లు లేకుండా క్యూ లైన్ల ఏర్పాట్లు, మంచినీరు సరఫరా, అన్నదానం మొదలు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించడం

మనుబోలు పంచాయతీ కార్యదర్శిగా గరుడయ్య

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు పంచాయతీ కార్యదర్శిగా గరుడయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. అదేవిధంగా పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా వీధి దీపాలు, కుక్కల స్వైరవిహారం తదితర వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు.

రాపూరు ఎంపీడీఓగా భవాని

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల పరిషత్ మండల అభివృద్ధి అధికారిణిగా భావాని బాధ్యతలు చెపట్టారు. ఆమెను రాపూరు మండల టిడిపి నాయకులు నల్లవర్ల వెంటరమణా రెడ్డి, అఖిలి వలస సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి మర్యాద పూర్వాకంగా కలుసుకొని శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్డిఓని కలిసిన బిసి ఐక్యత భవన్ అధ్యక్షులు

విశాలాంధ్ర-కావలి : ఇటీవల సాధారణ బదిలీపై కావలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎం.వంశీకృష్ణ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బీసీ ఐక్యత భవనం రాష్ట్ర అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్ మర్యాద పూర్వకముగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అద్దంకి ప్రభాకర్ మాట్లాడుతూ కావలి డివిజన్ పరిధిలో బీసీ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆయన కోరారు. దీనిపై ఆర్డిఓ స్పందించి సమస్యలు పరిష్కరణ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఉరిటి గోవింద్, ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిఆర్ఎంటిలతో ఎంఈఓ సమావేశం

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక మండల విద్యా వనరుల భవనంలో మండల సిఆర్ఎంటిలతోమండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు సమావేశం సోమవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరును ప్రతిరోజు ఆన్లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. మనబడి మన భవిష్యత్తు పనులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం పరిశీలించాలన్నారు . పాఠశాలల ఆర్వో ప్లాంట్ రన్నింగ్ రిపైర్స్, ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు స్వర్ణాంధ్ర కార్యక్రమం, బడి బయటి పిల్లల సమాచారం, యు డైస్ ప్లస్, పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులను ఓపెన్ యూనివర్సిటీలో చేర్పించాలన్నారు. పాఠశాలల, టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్, ఎగ్స్ చిక్కిలు సకాలంలో ప్రధానోపాధ్యాయులు ఇండెంట్ పెట్టే విధంగా సూచించా లన్నారు. ఈ సందర్భంగా సిఆర్ఎంటిలకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిఆర్ఎంటిసిలు పాల్గొన్నారు.

శ్రీ లలిత త్రిపుర సుందరి అవతారంలో శ్రీ పోతు కొండ అంకాలమ్మ

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలంలోని వేపినాపి సమీపంలోని పోతు కొండపై వెలసిన శ్రీ అంకా ళమ్మ శరన్నవరాత్రి మహోత్స వాలలో వ్యవస్థా పక ధర్మకర్తలైన పాప కన్ను కుటుంబ సభ్యులు పర్యవేక్ష ణలో కుటుంబ సభ్యులైన పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతున్న శరన్నవ రాత్రి మహోత్సవాల్లో ఐదవ రోజు సోమవారం శ్రీ లలిత త్రిపుర సుందరి అవతారంలో అంకాళమ్మ భక్తులకు దర్శన మిచ్చారు. ప్రతి రోజు మధ్యాహ్నం అన్నవితరణ కార్యక్రమం జరుగుతుందని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తాయని పాప కన్ను వేణుగోపాల్ రెడ్డి,వీరితో పాటు రిటైర్డ్ టీచర్ సుబ్బారెడ్డి తెలిపారు.

ఎంపిడిఓని కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా బాధ్యతలు చెపట్టిన భవానిని రాపూరు మండల జన సేన వీర మహిళా అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి, జనసేన మండల నాయకులు ఎంపిడిఓ కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలసి శాలవా కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి మండలంలోని పలు సమస్యలు వీర మహిళ తెలియజేసారు.

ఎస్సీవర్గీకరణను అమలు చేయాలి :ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సుప్రీం కోర్టు తీర్పు ప్రకారము వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని, లేదంటే మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలతో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ,జిల్లా కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందరరేగా పందిటి సుబ్బయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ముప్పై సంవత్సరాలు పోరాటం సాగిస్తే ఆయా రాష్ట్రాలు ఎలాంటి అభ్యంతరం లేకుండా వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఇలాంటి పరిస్థితుల్లో కూడా కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. మాదిగలంతా చంద్రబాబు మీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించుకున్నామని, మా నమ్మకాన్ని మీరు వమ్ము చేయకుండా వెంటనే వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఆగస్ట్ 1న సుప్రీంకోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందనీ, వర్గీకరణకు కట్టుబడి ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఆ దిశగా ప్రయత్నాలు సాగించాలన్నారు. వర్గీకరణ అమలు కాకపోవడంతో మాదిగలు నష్టపోతున్నారని రాబోయే విద్యా సంవత్సరంలోపు ఎట్టి పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలు గద్దం శేఖర్, పలిగిలి వెంకట రమణయ్య , పోలయ్య తదితరులు పాల్గొన్నారు .

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో సిఏటిసి క్యాంపు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : సిఏటిసి -5 క్యాంప్ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, కందుకూరు నందు జరుగుచున్న సందరరేగా ఈ క్యాంప్ ను సోమవారం ప్రారంభించారు.ఈ ప్రోగ్రాంలో భాగంగా ఎన్.సి.సి క్యాడేట్లు ఎలా నడుచుకోవాలి ఎటువంటి క్రమశిక్షణ పాటించాలి అనే దాని గురించి ప్రారంభకులు లెఫ్టినెంట్ కల్నల్ వి.మోహన్ స్నేహపూర్వక ప్రసంగంలోవివరించారు. అలాగే వారికి సంబంధించిన వివిధ అంశాలు, ఫిజికల్ ట్రైనింగ్, ఫైరింగ్, డ్రిల్ మొదలగు అంశాల యందు ట్రైనింగు ఈ పది రోజుల లో జరగనున్నది ఏ.ఓ. సత్యనారాయణ మరియు సబ్ మేజర్ పుష్ప రాజ్ వివరించారు. అలాగే క్యాడెట్లకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని సౌకర్యాలు ను కల్పించిన ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజి యాజమాన్యం కరస్పాండెంట్ రామయ్యకు, ఎన్.ఎన్.సి ఆఫీసర్ హిమామ్ షా ఎన్.సి.సి నిర్వాహకులు ఎస్.ఎన్.మీరావలి కి మరియు క్యాంప్ లో అన్ని విధాలా సహాయం చేస్తున్న ప్రకాశం ఇంజనీరింగ్ ఎన్‌సిసి క్యాడేట్స్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

బడే వారి పాలెంలో మాలల చైతన్య సదస్సు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: కందుకూరు నియోజకవర్గ గ్రామ చైతన్య సదస్సులలో భాగంగా ఈనెల 6వ. తేదీ ఆదివారం వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెం గ్రామం నందు సభ నిర్వహించడం జరిగింది సభకు అధ్యక్షులు గా బొమ్మల ఉత్తరరావు వ్యవహరించగా, ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు కోర్ కమిటీ కన్వినర్ చిడితోటి శ్రీరాములు సామాజిక వేతలు పాలేటి కోటేశ్వరరావు ఉపాధ్యాయులు కట్టా రమేష్ మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమణయ్య చనమాల కోటేశ్వరరావు, నల్లపు చంద్రశేఖర్ లు మాలల ఆత్మగౌరవ పోరాటాలలో యువత భాగస్వాములు కావాలని. డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ మన క్షేమం కోసం రాజ్యాంగంలో కల్పించిన ఫలాలను కాపాడు కోటానికి జాతి ప్రజలు ఐక్యంగా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునివ్వగా.. గ్రామ పెద్దలు అంజిబాబు రామారావు గారు,దర్మేంద్ర యువకులు,మహిళలు పాల్గొని జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలో చిడితోటి శ్రీరాములు కోర్ కమిటీ కన్వినర్ ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు. పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్ళి గల్లంతైన

చెంచయ్య మృత దేహం లభ్యం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మం డలంలోని కండలేరు జలాశయంలో చేపల వేటకు వెళ్ళి మత్స్యకారుడు గల్లంతైన సంఘటన ఆదివారం రాపూరు మండలంలోని ఓబులా యపల్లి గ్రామములో జరిగింది. ఓబులాయపల్లి గ్రామానికి చెందిన పంతగిరి చెంచయ్య(27) గిరజ నుడు గ్రామానికి సమీపంలోని కండలేరు జలాశయంలో చేపలు పట్టేందుకు తెప్ప లో వెళ్ళగా.తిరిగి వడ్డుకు వచ్చే సమయంలో తెప్ప తిరగబడడం తో చెంచయ్య నీటిలో పడిపోవడంతో.దూరంనుండి గమ నించిన సహచరులు అక్కడకు చెరుకోని గాలింపు చర్యలు చెపట్టా రు.చీకటి పడడంతో చెంచయ్య జాడతెలియరాలెదు.పోలీసులకు సమాచారం అందజెయడంతో సోమవారం ఉదయం రాపూరు ఎస్ ఐ వేంకట్ రాజేష్ సోమవారం గజ ఈతగాళ్ళతో గాలింపు చర్యలు చేపట్టి గా పంతగిరి చెంచయ్య మృత దేహం లభ్యం అయినది. మృతి దేహాన్ని రాపూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి కెసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వేంకట్ రాజేష్ తెలియజేసారు.

పంటల తనిఖీ

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలో రైతులు వేసిన, వేయబోతున్న పంటలు తెలుసుకునేందుకు మండలంలోని పలు పంచాయతీలలో వ్యవసాయ సంయుక్త సంచాలకులు రాజ్ కుమార్ సోమవారం పర్యటించారు.ఇందుకూరుపేట ఏడిఏ రాజకుమార్ మండలంలోని పలు గ్రామాలను ముత్తుకూరు, బ్రహ్మదేవం మామిడిపూడి గ్రామాలను ఈ పంట తనిఖీ నిమిత్తము ఆయా గ్రామాలలోని పొలాలను సందర్శించి సర్వే నెంబరు, విస్తీర?ం ,పంట రకము ఇవన్నీ కూడా కరెక్ట్ గా నమోదు అయినయా లేవా అన్న విషయాలను పరిశీలించి నిర్ధారించుకోవడం జరిగింది. అదేవిధంగా మండల కార్యాలయం నందు విఏఏ లందరికీ కూడా పొలంబడి మీద ఒక శిక్షణా కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి జోత్స్నా రాణి, వ్యవసాయ గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

15 పీఠాలు దర్శించుకున్న స్వామీజీ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: శ్రీ నర్మదానంద బ్రహ్మచారి స్వామీజీ. వీరు మధ్యప్రదేశ్‌లోని నర్మదా నది జలకూటి గ్రామ వద్ద గల శ్రీ రేవా పంచవటి సేవాన్యాస్ ఆశ్రమ నుండి బయలుదేరారు. వీరు అష్టాదశ పీఠాలు కాలినడకన ప్రయాణం చేస్తూ దర్శనం చేసుకుంటూ వస్తున్నారు. ఇప్పటివరకు 15 పీఠాలు దర్శించారు.వీరు 8 వ తేది ఉదయం .అగ్రహారం గ్రామం నుండి బయలుదేరి మాలపాడు మీదుగా వ లేటివారిపాలెం మండలం రామచంద్రాపురం చేరుకుని అక్కడ మధ్యాహ్నం భోజనం చేస్తారు . ప్రతిరోజు 14 కిలోమీటర్లు నడుస్తూ వీరు తన పాదయాత్రను కొనసాగి స్తున్నారు వీరి వయస్సు 75 సంవత్స రాలు. వీరు ఇంగ్లీష్, హిందీ తప్ప వేరే భాషలు మాట్లాడలేరు. 8వ తేదీ సా యంత్రం రామచంద్రాపురంలో బయలుదేరి ఓలేటివారిపాలెం మీదుగా లింగసముద్రం చేరుకుంటారు.

ఎస్పీని కలిసిన వీరంపల్లి వైసీపీ నాయకులు

విశాలాంధ్ర- మనుబోలు: ఎస్పీ రాకేష్ ను ఆదివారం వీరంపల్లి వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీతో గ్రామంలో పలు విషయాలపై చర్చించారు.

బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో

విశాలాంధ్ర-కావలి: కావలిలోని వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. బాష ఆధ్వర్యంలో ఇటీవల బదిలీపై కావలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎం. వంశీకృష్ణ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, మర్యాద పూర్వకముగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ బాష, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఎం వి.ప్రసాద్ రావు, ఆపదారేధవ సేవా ట్రస్ట్ ఎం.వి. మధుసూదన్ రావు, సంయుక్త సేవా సంస్థ జి.సురేంద్ర,. పీఎంపీ ఉపాధ్యక్షులు వంటేరు.మస్తానయ్య, టైం టు హెల్ప్ ఎన్. రమేష్, జాగో సంస్థ,షేక్. జమీర్,గుడ్ మెన్ సేవా ట్రస్ట్ బ్రహ్మయ్య, ఘంటసాల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర – దగదర్తి : 2024-25 విద్యా సంవత్సరంలో డిగ్రీలో ప్రవేశానికి గాను ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కావలి పట్టణం కోఆపరేటివ్ కాలనీ లోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం విద్యార్థులు అక్టోబరు 7 నుండి 9వ తేదీ వరకు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో కళాశాలలో సంప్రదించాలని కోరారు. స్పాట్ అడ్మిషన్లు పొందిన వారికి హాస్టల్ వసతి, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు ప్రభుత్వం నుంచి లభించవని ఆమె తెలిపారు. మరింత సమాచారం కోసం 7989526149, 92474 21363, 80083 14552 నంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

ప్రజా ఫిర్యాదులకు ఎనిమిది అర్జీలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల సేకరణ డైల్ యువర్ కమీషనర్ కార్యక్రమానికి 8 అర్జీలు వచ్చాయని కమిషనర్ అనూష తెలిపారు వాటిపై విచారణ జరిపి సకాలంలో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం తదితర సమస్యల పై 9177 700267 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను తెలుపగలరని కమిషనర్ అనూష తెలిపారు.

పారిశుద్ధ్యం పట్ల బాధ్యత కలిగి ఉండాలి

-నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని కోదండరామపురం ఏరియాలో స్వయంగా 3 సంవత్సరాల బాలుడు రామ్ స్వయంగా చెత్తను పారిశుధ్య కార్మికులకు అందించాడు. దీంతో విషయం తెలుసుకున్న నగర కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి రామ్ గృహానికి వెళ్లి బాలుడును సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా బాలుడును స్ఫూర్తిగా తీసుకొని పరిసరాల శుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ చెత్తను పారిశుధ్య కార్మికులకు అందజేయాలని కోరారు.

సేంద్రియ, మత్స్య ఉత్పత్తులను ప్రోత్సహించాలి: మేయర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : సేంద్రియ మత్స్య ఉత్పత్తులను ప్రోత్సహించాలని నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి జయ వర్ధన్ పిలుపునిచ్చారు. నెల్లూరులోని వి ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన మూడవ రాష్ట్ర ఆర్గానిక్ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ లో ఆమె పాల్గొన్నారు. ఫుడ్ ఫెస్టివల్ సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మత్స్యకార సంక్షేమ సమితి, జల నిధి ఫిషర్ మెన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. సముద్ర ఆహార ఉత్పత్తులకు సముచిత ప్రచారం లభించాలని ఆకాంక్షించారు. మన రాష్ట్రంలో సముద్రం ద్వారా లభించే ఆర్గానిక్ సముద్ర ఉత్పత్తులను మన ప్రాంతం వారే తినే విధంగా ప్రచారం చేయాలని సూచించారు.

కాకాని వ్యక్తిగత విమర్శలు మానుకో

విశాలాంధ్ర-ముత్తుకూరు: కాకాని గోవర్ధన్ రెడ్డిఏదైనా రాజకీయంగా మాట్లాడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని వ్యక్తిగత విమర్శలు చేయడంమాను కోవాలని సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు కోరారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో విలేకరుల సమావేశం సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో కోట్ల రూపాయల అవినీతి చేసి భూములు ఆక్రమణ్రావెల్ తండా అమాయకుల పైన అక్రమ కేసులు పెట్టి అధికారాన్ని చలాయించి పోలీసు వారిని అడ్డుపెట్టుకొని రాజకీయం చేసి ఓడిపోయి దిక్కుతోచని పరిస్థితిలో ప్రజల చేత ఎన్నుకోబడి ఎన్డీఏ కూటమి అభ్యర్థి సర్వేపల్లి నియోజకవర్గ అభివ ృద్ధి ప్రదాత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని వ్యక్తిగతంగా విమర్శిస్తూ రోజుకొక ప్రెస్ మీట్ పెట్టడం రోజుకు ఒక విధంగా మాట్లాడడం అర్థం కాని స్థితిలో అయోమయం స్థితిలో ఉన్నటువంటి కాకాని గోవర్ధన్ రెడ్డి ఓడిపోయిన తర్వాత ప్రెస్ మీట్ లు పెట్టడం వల్ల జిల్లా అధ్యక్షుడిగా నియమతులయ్యారేమో కాకాని గోవర్ధన్ రెడ్డి అదే కంటిన్యూ చేస్తే వైసిపి పార్టీకి కూడా అధ్యక్షుడు అవ్వాలని ఆలోచనలో ఉన్నట్టున్నాడని కాబట్టి వైసిపి నాయకులు కూడా కొద్దిగా జాగ్రత్త పడండి కాకాని గోవర్ధన్ రెడ్డి చేసిన అవినీతి అక్రమాలకు ఎన్నో ఆనవాళ్లు సర్వేపల్లి నియోజకవర్గం మాత్రం ఎక్కడ కూడా అభివృద్ధి చేయకుండా కాలయాపన చేసి నేడు ఇంకా మీడియా సమావేశాలు పెడుతున్నాడు అంటే నువ్వు ఏమి అభివ ృద్ధి చేసావో సర్వేపల్లి నియోజకవర్గం లో చూపించిన తర్వాతే మాట్లాడు లేకపోతే నీకు ప్రజలే బుద్ధి చెప్పారు అయినా నీకు ఇంకా జ్ఞానం రాలా ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, సందూరి శ్రీహరి రహమాన్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన

అర్జీలపై చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన వినతులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని శంకరన్ హాల్ లో ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన వినతులపై తీసుకున్న చర్యలు గురించి జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన వినతులపై ప్రత్యేక ద ృష్టిపెట్టాలనిజిల్లాఅధికారులకు సూచించారు. జిల్లాలో ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన అర్జీలను మూడు నెలలలోగా పరిష్కరిం చాలన్నారు. ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు చేయ దగ్గ పనులను వెంటనే చేపట్టాలన్నారు. చేయలేని పనులపై స్పష్టమైన వివరాలతో తెలియజేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లాఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి , మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చిన్న యంత్ర

పరికరాల వినియోగంపై శిక్షణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు శాస్త్రవేత్తలు వివేక్ కామత్ మరియు డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో కందుకూరు మండలంలోని పలుకూరు గ్రామంలో ఎస్.సి.మహిళల కోసం "శ్రమ తగ్గించే పరికరాలపై" ఐదు రోజుల నైపుణ్యాభివ ృద్ధి శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మహిళలకు చిన్నపాటి వ్యవసాయ పరికరాలు పరిచయం చేయడం ద్వారా శారీరక శ్రమను తగ్గించడంలో మరియు వ్యవసాయ పనుల్లో ఉత్పాదకతను, సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడడం కోసం లక్ష్యంగా పెట్టుకొని నిర్వహించడం జరిగింది. అలాగే, ఈ పరికరాలను సులభంగా మరియు సురక్షితంగా వినియోగించుకునే నైపుణ్యాన్ని అభివ ృద్ధి చేయడంలో సహాయపడే విధంగా ప్రాక్టికల్ శిక్షణ అందించబడింది. వ్యవసాయ మహిళల ప్రత్యేక అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని, వారికి తగిన శ్రమ తగ్గించే పరికరాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం దక్షిణ ప్రాంత వ్యవసాయ యంత్రాల శిక్షణ మరియు పరీక్షా సంస్థ (ఎస్ ఆర్ ఎఫ్ ఎం టి %ు టి ఐ) అనంతపురం జిల్లా వారి సహకారంతో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ కనకప్ప మరియు సీనియర్ టెక్నీషియన్ భాస్కర్ రావు పాల్గొని మహిళలకు ప్రాక్టికల్ డెమోలను చేపించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం మరియు వ్యవసాయ మహిళల జీవనోపాధిని మెరుగుపరచడం అనే ఉద్దేశ్యంతో నిర్వహించడం జరిగింది.